# అట్లాంటా నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన సుధీర్ రుద్రరాజు మృతదేహం



డాలస్, ఫిబ్రవరి 11 : అట్లాంటాలో ఇటీవల దారుణ హత్యకు గురైన ప్రవాసాంధ్ర ఇంజనీర్ సుధీర్ రుద్రరాజు మృతదేహం ఇక్కడ నుంచి లుఫ్తాన్సా విమానంలో బయలుదేరింది. భారత కాలమానం ప్రకారం గురువారం తెల్లవారుజామున సుధీర్ రుద్రరాజు మృతదేహం హైదరాబాద్ చేరుకుంటుంది. హైదరాబాద్ విమానాశ్రయంలో సుధీర్ రుద్రరాజు తల్లిదండ్రులకు, మృత దేహాన్ని అప్పగిస్తారు. అట్లాంటాలో మెకానికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న సుధీర్ రుద్రరాజును మిల్‌బర్న్ సిటీలో గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపడం తెలిసిందే.

సుధీర్ రుద్రరాజు హత్యకు ప్రవాసాంధ్ర సంఘాలు తీవ్ర విచారం వ్యక్తం చేశాయి. హతుని కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించాయి. 'తానా' తాత్కాలిక అధ్యక్షులు జయరామ్ కోమటి, 'ఆట' అధ్యక్షులు జితేందర్ రెడ్డితో పాటు 'తానా' కార్యదర్శి ప్రసాద్ తోటకూర, 'తానా' ట్రెజరర్ మోహన్ నన్నపనేని, 'తామా' అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి తం గిరాల తదితరులు సుధీర్ రుద్రరాజు హత్యపై ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ప్రవాసాంధ్రుల వరుస హత్యల నేపథ్యంలో భద్రతాంశాలపైనా వీరు దృష్టి సారించారు.